ప్రజాపక్షం
జిల్లా అనుబంధం
నల్లగొండ సూర్యాపేట యాదాద్రి
ఆదివారం | 21 జూన్ , 2026 | పేజీలు : 06

## యూరియా యాప్ ప్రారంభించిన ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రైతులకు యూరియా ఎరువుల పంపిణీ ప్రక్రియను మరింత పారదర్శకంగా, సులభతరంగా చేయాలనే ఉద్దేశ్యంతో యూరియా బుకింగ్ యాప్ను రూపొందించినట్లు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి యూరియా యాప్‌ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ రంగంలో సాంకేతికతను వినియోగిస్తూ పలు సంస్కరణలు తీసుకువస్తోందని తెలిపారు. యూరియా కోసం రైతులు అనవసర ఇబ్బందులు పడకుండా, సమయానికి ఎరువులు అందేలా ఈ యాప్ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. యూరియా స్టాక్ పూర్తయ్యే వరకు బుకింగ్ ప్రక్రియ ఓపెన్లో ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు. అలాగే రేపటి నుంచి ప్రతిరోజూ ఉదయం 6 గంటలకు ఒకసారి, సాయంత్రం 6 గంటలకు మరోసారి యాప్లో బుకింగ్లు ఓపెన్ అవుతాయని చెప్పారు.



## చందూరు ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్‌గా చెరుపల్లి ఆంజనేయులు

**ప్రజాపక్షం/చందూరు:** చందూరు ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్‌గా గట్టుప్పలకు చెరుపల్లి ఆంజనేయులు శనివారం ప్రమాణస్వీకారం చేశారు. గతంలో చందూరు ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్‌గా పని చేసిన కోడి సుష్మావెంకన్న చందూరు మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్‌గా ఎన్నిక కావడంతో ఎఫ్ఎస్‌సిఎస్ నాన్ ఆఫీసియల్ సభ్యుల నుండి ఒకరిని చైర్మన్‌గా ఎన్నుకునే కార్యక్రమాన్ని శనివారం సంబంధిత అధికారులు నిర్వహించారు. గట్టుప్పల గ్రామానికి చెందిన డైరెక్టర్ చెరుపల్లి ఆంజనేయులును చైర్మన్ అభ్యర్థిగా ప్రతిపాదించగా 8మంది డైరెక్టర్లు ఆమోదించడంతో చెరుపల్లి ఆంజనేయులు చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. చందూరు ఎఫ్ఎస్‌సిఎస్ లో మొత్తం 13మంది డైరెక్టర్లకు గాను అందులో ఒక డైరెక్టర్ దుబ్బరాములు డిఫాల్ట్ అయ్యారు. చైర్మన్‌గా ఉన్న కోడి సుష్మావెంకన్న కౌన్సిలర్‌గా ఎన్నిక కావడంతో 11మంది మాత్రమే డైరెక్టర్‌లు ఉన్నారు. వీరిలో చైర్మన్ ఎన్నికకు 8మంది డైరెక్టర్‌లు చైన్మన్ ఎన్నికకు హాజరై అందరూ చెరుపల్లి ఆంజనేయులుకు ఆమోదం తెలుపగా చందూరు ఎఫ్ఎస్‌సిఎస్ చైర్మన్‌గా ఆంజనేయులు ఎంపిక కావడం జరిగింది. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ చందూరు ఎఫ్ఎస్‌సిఎస్ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. అనంతరం నూతన చైర్మన్ చెరుపల్లి ఆంజనేయులును ఉమ్మడి నల్లగొండ డిసిసిబి అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ రెడ్డి, చందూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు ,కాంగ్రేస్ చందూరు మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం ,కాంగ్రేస్ మండల మాజీ అధ్యక్షుడు పల్లె వెంకన్న, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ దోటి వెంకటేశ్ యాదవ్ శాలువా కప్పి అభినందించారు.

## అధికార యంత్రాంగంతో ప్రజల సమస్యలకు పరిష్కారం



**ప్రజాపక్షం/దేవరకొండ;** మండలంలోని సభావత్ తండా , ధర్మతండా గ్రామాల్లో శనివారం దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ అధికార యంత్రాంగంతో కలిసి మార్నింగ్ వాక్ విత్ పీపుల్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లో పర్యటిస్తూ ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లో నెలకొన్న తాగునీరు, రహదారులు, పారిశుద్యం, విద్యుత్ ఇతర మౌలిక వసతులకు సంబంధించిన సమస్యలను ప్రజల నుండి తెలుసుకొని సంబంధిత అధికారులతో అక్కడికక్కడే సమీక్ష నిర్వహించి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలకు అందుబాటులో ఉండి పాలన అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం అని ఎంఎల్ఏ బాలునాయక్ పేర్కొన్నారు. ఈసందర్భంగా గ్రామ ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన మంచినీటి బోరును ఎంఎల్ఏ ప్రాంరభించారు. గ్రామ పంచాయతీ ధర్మతండాలో ఎల్ఈడి లైట్లు ప్రారంభించి అధికారులు ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని చెట్లను నాటారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, మండల పార్టీ నాయకులు, సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

**వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటిన ఎంఎల్ఏ బాలునాయక్**

దేవరకొండ పట్టణంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో శనివారం నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమంలో దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలునాయక్ పాల్గొని మొక్కలు నాటారు. ఈసందర్భంగా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు తమ వంతు బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని ఎంఎల్ఏ పిలుపునిచ్చారు.

## మీ సేవ కేంద్రాల్లో నేటి నుంచి డిజిటల్ రసీదుల విధానం

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** మీసేవ కేంద్రాల్లో సర్టిఫికెట్ల కోసం దరఖాస్తు చేసుకున్న తర్వాత ఇచ్చే కాగితపు రసీదులకు బదులు శుక్రవారం నుంచి డిజిటల్ రసీదుల విధానం అమలు అవుతున్నట్లు మీసేవ జిల్లా మేనేజర్ జి. గఫ్సార్ అహ్మద్ తెలిపారు. జిల్లాలోని 90 మీ సేవ కేంద్రాల్లో డిజిటల్ రసీదుల విధానం అమల్లోకి వచ్చిందన్నారు. ఇకపై కాగితపు ప్రింట్లకు బదులుగా దరఖాస్తుదారుడి రిజిస్టర్డ్ మొబైల్ నంబరు ఎస్ఎంఎస్ ద్వారా అక్నాలెడ్జ్మెంట్ హైపర్ లింక్ పంపనున్నారు. పాత పద్ధతిలో ప్రింట్ ఇస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అట్టి ఎస్ఎంఎస్‌లో అప్లికేషన్ నంబర్, సేవ పేరు, చెల్లించిన ఫీజు వివరాలతోపాటు ఒక హైపర్ లింక్ ఉంటుందన్నారు. పౌరులు ఆ లింక్‌పై క్లిక్ చేసి తమ అక్నాలెడ్జ్మెంట్ రశీదును ఎప్పుడైనా వీక్షించవచ్చన్నారు. సర్టిఫికెట్ చేతికి వచ్చే వరకు ఈ ఎస్ఎంఎస్‌ను సురక్షితంగా ఉంచుకోవాలని సూచించారు. దీని వల్ల కాగితాలు పోగొట్టుకునే భయం ఉండదన్నారు. మొబైల్‌కు వచ్చిన ఎస్ఎంఎస్ పొరపాటున డిలిట్ అయినా లేదా పోయినా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. మీసేవ అప్లికేషన్‌లో సదరు ఎస్ఎంఎస్ తిరిగి పంపించే సౌకర్యాన్ని కల్పించారు. జూన్ 19 నుంచి ఎలాంటి ఫిజికల్ రసీదులను ప్రింట్ తీసి ఇవ్వకూడదని స్పష్టమైన ఆదేశాలు ఉన్నాయన్నారు.

## యోగా చేస్తే రుగ్మతలు దూరం

### యోగా అసనాలతో తగ్గుతున్న బిపి,షుగర్, థైరాయిడ్

### నేడు అంతర్జాతీయ యోగా దినోత్సవం



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** ప్రతి సంవత్సరం జూన్ 21న అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని జరుపుకుంటారు. యోగా వల్ల కలిగే శారీరక, మానసిక ఆరోగ్య ప్రయోజనాలపై ప్రపంచవ్యాప్తంగా అవగాహన కల్పించడం, ప్రజలను ఆరోగ్యకరమైన జీవనశైలి వైపు నడిపించడం దీని ముఖ్య ఉద్దేశం. నేటి ఆధునిక జీవితంలో ఒత్తిడి, ఆందోళనలను తగ్గించి, మానసిక స్పష్టతను పెంపొందించడానికి యోగా ఎంతో దోహదపడుతుందని యోగా గురువులు పేర్కొంటున్నారు. యోగా ఆసనాలు, ప్రాణాయామం ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఇది కండరాల బలాన్ని, శరీర సమతుల్యతను మెరుగుపరుస్తుంది. మధుమేహం, రక్తపోటు వంటి జీవనశైలి వ్యాధుల నియంత్రణకు యోగా ఒక చక్కటి సాధనం మని చెబుతున్నారు. ఉత్తరార్థగోళంలో జూన్ 21వ తేదీని వేసవి కాలస్థితి" అంటారు. ఇది సంవత్సరంలోనే అత్యంత సుదీర్ఘమైన పగటి సమయం ఉన్న రోజు. భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదన మేరకు ఐక్యరాజ్యసమితి 2014 డిసెంబరులో ఈ రోజును అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని యోగ గురువులు చెబుతున్నారు.

**యోగ అసనాలు ఆరోగ్యానికి సోపానాలు : నాగేశ్వరరావు**


ప్రతిరోజు యోగ అసనాలు చేయడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఉల్లాసంగా, ఉత్సాహంగా జీవించవచ్చని సీనియర్ యోగా గురుజి ఉట్కూరు నాగేశ్వరరావు పేర్కొంటున్నారు. నిత్యం ప్రజలు తమ సమస్యలతోసతమతమవుతుంటారని ఇలాంటి వారికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని గత 20 సంవత్సరాలుగా ప్రజలకు ఉచితంగా యోగా సనాలు నేర్పిస్తున్నానని తెలిపారు.

**మానసిక ప్రశాంతత కలుగుతుంది: గృహిణి దాసిరెడ్డి వినీత**

నేను గృహానిగా ఉంటూ ఎన్నో మానసిక పరిస్థితులు ఎదుర్కొన్నారని వాటి అన్నింటిని అధిగమించడానికి నేను గత రెండు సంవత్సరాలుగా యోగ శిక్షణ తీసుకొని ఆరోగ్యంగా జీవిస్తున్నానని నల్లగొండ పట్టణానికి చెందిన దాసిరెడ్డి వినీత తెలిపారు.

## క్యాబినెట్ తీర్మానాన్ని ఉపసంహరించుకోవాలి

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి



**ప్రజాపక్షం/భువనగిరి :** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కేంద్ర ప్రభుత్వం నిబంధనల మేరకే ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పు ఏకగ్రీవ తీర్మానం చేయడం సిగ్గు చేటని, వెంటనే తీర్మానానికి ఉపసంహరించుకోవాలని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించి, మాట్లాడారు. గత పది సంవత్సరాల కాలంలో మాజీ సీఎం కేసీఆర్ రైతులకు 24 గంటలు కరెంటుతో పాటు సాగునీరు అందించి, దేశంలోనే వరి ధాన్యాన్ని పండించే నెంబర్వన్ రాష్ట్రంగా తీర్చి దిద్దాడని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా ఇవ్వడం లో విఫలమయ్యారని ఆరోపించారు. అధికారం ఉన్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రం నిర్ణయం మేరకు దాన్యం కొనుగోలు చేస్తామని అనడం సరికాదని, అలాంటప్పుడు అధికారంలో ఉండి ఏం ప్రయోజనం అని నిలదీశారు. గతంలో కెసిఆర్ ధాన్యాన్ని కొనుగోలు చేయమని చెప్తే ఢిల్లీలో ధర్నా చేయించిన ఘనత కేసిఆర్కే దక్కింది అన్నారు. కేంద్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయను అన్నప్పుడు అఖిలపక్ష నాయకులతో కలిసి ఢిల్లీలో ధర్నా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ గవర్నమెంట్ ధాన్యం కొనుగోలు నిర్ణయంపై వెనక్కి తగ్గాలని లేనియెడల టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున రైతులతో కలిసి ప్రజా ఉద్యమాలు నిర్మించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అయినప్పటికీ వెనక్కి తగ్గకపోతే గ్రామాలలో మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ, ఎమ్మెల్యేలను రైతులతో కలిసి అడ్డుకుంటామని అన్నారు. కలెక్టరేట్ ముట్టడి మండల కేంద్రంలో ధర్నా నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మాజీ కన్వీనర్ కొలుపుల అమరేందర్, మాజీ జెడ్పిటిసిలు సూబ్బూరు బీరు మల్లయ్య, మొగుల శ్రీనివాస్, పట్టణ, మండల అధ్యక్షులు కిరణ్ కుమార్, జనగాం పాండు, రాష్ట్ర నాయకులు శెట్టి బాలయ్య యాదవ్, రైతు సమన్వయ సమితి మండల మాజీ కన్వీనర్ కంచి మల్లయ్య పాల్గొన్నారు.



## అభివృద్ధి సాధకునికి అండగా ఉందాం

**ప్రజాపక్షం/మోతె** : అభివృద్ధి సాధకునికి అండగా ఉండాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రం లోని రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా భారీ కేక్‌ను కట్ చేసి అరటి పండ్లను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లా డుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తన జీవితాన్ని దేశం కోసం ప్రజల సేవకు అంకితం చేసిన గొప్ప మానవతా వాది అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ సెల్ కోఆర్డినేటర్ మధుసూదన్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కుప్పరాజు సతీష్, నాయ కులు పులి ఈదయ్య, వెలుగు వీరన్న, బొడ్డు నర్సయ్య, మేకల గురుకృష్ణ, పుల్లారావు పాల్గొన్నారు.

## అభివృద్ధికి ఆకర్షితులై చేరిక



**ప్రజాపక్షం/మోతె** : కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభి వృద్ధికి ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందిన నాయ కులు పార్టీలో చేరుతున్నారని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలో వివిధ పార్టీలకు చెందిన మోతె, బోడబండ్లగూడెం గ్రామాలకు చెందిన ఇద్దరు సర్పం చ్‌లు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దోసపాటి అనురాధ ఆంజ నేయులు, కాటిపల్లి ఉమ శ్రీనివాస్, బొడ్డు నర్సయ్య, వార్డు సభ్యులు వీరబాబు పాల్గొన్నారు.

## స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : తెలంగాణ రాష్ట్రంలో స్వర్ణకార సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ స్థానిక తహసిల్దార్ పల్నాటి శ్రీని వాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. జీవో 272 సవ రణ చేసి అనధికార బంగారం రికవరీ కేసులు నుండి కాపాడాలని, 50 సంవత్సరాలు దాటిన స్వర్ణకారులకు 5000 పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకార మండల అధ్యక్షుడు దాసోజు వెంకటాచారి, ప్రధాన కార్యదర్శి కొండోజు వెంకటే శ్వర్లు, కోశాధికారి కొండ్రోజు భీష్మాచారి, స్వర్ణకార సంఘం నాయకులు రాచకొండ రమేష్ చారి, వజ్రాల వెంకటాచారి, రాచకొండ యాదగిరి, చారి నిరంజన్, ఆచారి కట్ల భాస్కరాచారి, కూరెళ్ళ జలంధర చారి తది తరులు పాల్గొన్నారు.



## ఘనంగా మంత్రి ఉత్తమ్, మాజీ మంత్రి జానారెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : రాష్ట్ర నీటిపారుదల, ఆహార పౌరసరఫరాల శాఖ మంత్రి నల్లమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి జన్మదిన వేడుకలను శనివారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (రెడ్ హౌస్)లో జిల్లా కాంగ్రెస్ కోశాధికారి కక్కిరేణి శ్రీని వాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిసిసి ప్రధాన కార్యదర్శి చకిలం రాజే శ్వర రావు మాట్లాడుతూ ఉత్తమ్ కుమార్ రెడ్డి దేశం కోసం ఆర్మీలో పైలట్‌గా సేవలందించి, రాష్ట్రపతి భవ న్‌లో రక్షణ అధికారిగా పనిచేసి, రాజీవ్ గాంధీ సలహా మేరకు రాజకీయాల్లోకి ప్రవేశించి ప్రజలకు సేవ చేస్తున్నారన్నారు. సీనియర్ నాయకులు, మాజీ మంత్రి కుందూరు జానా రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సుదీర్ఘ కాలం పాటు మంత్రిగా 16 శాఖల్లో పనిచేసి ప్రజాసేవకు అంకితమైనారని గుర్తు చేశారు. వారు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండా లని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్య క్షులు అంజద్ అలీ, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ కుమ్మరి కుంట్ల వేణుగోపాల్, నాయకులు అబ్దుల్ రహీం, బైరు వెంకన్న గౌడ్, వేములకొండ పద్మ, ఆలేటి మాణిక్యం, నాగుల వాసు, సయ్యద్ తన్వీర్ హుస్సేన్, చిలుముల సునీల్‌రెడ్డి, వల్దాసు లక్ష్మి శ్రీని వాస్, కుంభం రాజేందర్, గునగంటి హేమ సతీష్, పిల్లల భవాని రమేష్ నాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా దుర్గామాత, మైసమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట



**ప్రజాపక్షం/బీబీనగర్** : మండలంలోని గొల్లగూడెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన దుర్గమ్మ మైసమ్మ తల్లి విగ్రహాలను వేద పండితుల డప్పు వాయిద్యాలతో ఘనంగా ప్రతిష్టించారు. ఈ సంద ర్భంగా బోనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ష్టించడంతోపాటు ప్రతినిత్యము ధూప దీప నైవే ద్యాలు తోపాటు పూజా కార్యక్రమాలు నిత్యము నిర్వ హిస్తే భక్తి లభిస్తుందని భక్తులను కోరారు. అనంతరం మండలంలోని బట్టుగూడెం గ్రామంలో హెచ్ఎండిఏ రూ.35 లక్షల నిధులతో సిసి రోడ్లను భువనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. అదేవిధంగా ఇందిరమ్మ నిధులతో నిర్మించిన ఇందిమ్మ ఇండ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు పట్టు వస్త్రాలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసమోని లత, మాజీ ఎంపిటిసి దాస మోని వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సవరణ పారదర్శకంగా జరగాలి



**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** : ఓటరు జాబితా ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమాన్ని పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని రెవెన్యూ డివిజనల్ అధికారి వేణుమాధవ రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని రైతువేదిక నందు బూత్ లెవల్ ఏజెంట్స్ అవగాహన సమావేశం జరిగింది. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా సవ రణ ప్రక్రియలో బిఎల్‌ఓల పాత్ర కీలకమన్నారు. అధి కారులు, ఏజెంట్లు సమన్వయంతో పనిచేసి అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని సూచిం చారు. ఈ సందర్భంగా అధికారులు ఓటరు జాబితా సవరణకు సంబంధించిన షెడ్యూల్ వివరాలను వెల్ల డించారు. జూన్ 25 నుండి జూలై 24 వరకు మండల వ్యాప్తంగా ఇంటింటి గణన నిర్వహిస్తామ న్నారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితాను ప్రచురిస్తామని పేర్కొన్నారు. అదే రోజు నుండి ఆగష్టు 30 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాల దాఖ లుకు అవకాశం ఉంటుందన్నారు. వచ్చిన దరఖాస్తు లను జూలై 31 నుండి సెప్టెంబర్ 28 లోపు పరిష్క రించి, అక్టోబర్ 1న అంతిమ ఓటరు జాబితాను విడు దల చేస్తామని వివరించారు. తహశీల్దార్ జి. రాజశే ఖర్ రెడ్డి, మాస్టర్ ట్రైనర్ శ్రీనివాసులు పాల్గొని ఏజెం ట్లకు శిక్షణ, అవసరమైన సూచనలు అందించారు. ఈ సమావేశంలో బిఎల్‌ఓ సూపర్‌వైజర్లు నవీన్, సీని యర్ అసిస్టెంట్ రాధ, ఆర్ఐ అజీజ్, రంజిత్ రెడ్డి, బూత్ లెవల్ ఏజెంట్లు పాల్గొన్నారు.

## గౌడలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**ప్రజాపక్షం/మోతె** : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో గౌడలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని గౌడ జన హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు ఎలికట్టె విజయ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని రాఘ వాపురం ఎక్స్‌రోడ్డులో ఆ సమితి జిల్లా కమిటి సమా వేశంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. అర్హులైన గౌడులందరికి మేనిఫెస్టో ప్రకటిం చిన నాటి నుండి రూ.4వేల పెన్షన్ అందించాలని డిమాండ్ చేశారు. గీతవృత్తినే నమ్ముకొని ఎందరో గౌడులు ప్రాణాలు కోల్పోతున్నారని ప్రభుత్వాలు ఏ మాత్రం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. వృత్తిలో మరణించిన, గాయపడిన గౌడలకు వెంటనే రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. సూర్యాపేట జిల్లాకు ధర్మభిక్షం, జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేర్లు పెట్టాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా నూతన కమిటిని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కారింగుల శ్రీని వాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా జలగం మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా తాడూరు సైదులు గౌడ్, మామిడి సీతారామాలు, తణుకునూరు అశోక్, జిల్లా కార్యదర్శిగా ఐతగాని జగన్, సోషల్ మీడియా ఇంచార్జిగా ముత్యం నరేష్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చిత్తలూరి నారా యణ గౌడ్, బిక్కి బుచ్చయ్య గౌడ్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి చౌగాని శ్రీనివాస్ గౌడ్, దంతూరి సోమన్న గౌడ్, తాడూరి లింగయ్య గౌడ్ పాల్గొన్నారు.



## బడి పంతులుగా మారిన ఎస్‌పి

**ప్రజాపక్షం/సూర్యాపేట** : సూర్యాపేట జిల్లా ఎస్‌పి కె. నరసింహ బడి పంతులుగా మారి ఏనిమిదో తరగతి విద్యార్థులకు ఉత్తర ధృవం.. దక్షిణ ధృవం పాఠాన్ని నేర్పించారు. శనివారం సూర్యా పేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఆయన సందర్శించి మరోమారు తన పూర్వపు ఉపాధ్యాయ వృత్తిని గుర్తు చేసుకొని సాంఘీకశాస్త్రం పాఠాలను విద్యార్థులకు బోధించారు. విద్యార్థులు ఆయన చెప్తున్న పాఠాలను ఆసక్తిగా విన్నారు. తాను పనిచేస్తున్న ప్రభుత్వ పాఠశాల నందే తన కుమారుడిని చదివిస్తున్న జూనియర్ అసిస్టెంట్ హరితను ఆయన అభినందించి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లా డుతూ ప్రభుత్వం అందిస్తున్న నాణ్యమైన విద్యను అందరూ సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో నిష్ణాతులైన అనుభవజ్ఞులైన నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి రవీందర్ రెడ్డి, డిఎస్‌పి ప్రసన్న కుమార్, సిఐ వెంకటయ్య, ఎస్‌ఐలు ఏడుకొండలు, సాయిరాం, ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే ఉజ్వల భవిష్యత్తు



**ప్రజాపక్షం/మోటకొండూర్** : ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థు లకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని మోటకొండూరు మండల విద్యాశాఖ అధికారి కేతిరెడ్డి రఘురాం రెడ్డి తెలిపారు. ఆయన శని వారం మోటకొండూరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్య క్రమంలో మాట్లాడుతూ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి చింతల భరద్వాజ్ రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ టెక్నాలజీ బాసర ట్రిపుల్ ఐటీకీ ఎంపికయ్యారని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నిష్ణాతులైన ఉపాధ్యాయులు ఉంటారని, బాసర ట్రిపుల్ ఐటీకి ఇద్దరు విద్యార్థులు, పాలిసెట్ కు10మంది,గురుకులాలకు 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారని తెలిపారు. ఈ విద్యాసంవత్స రం మన పాఠశాలలో నూతన అడ్మీషన్లు ఇప్పటివరకు 50 మంది వరకు వచ్చారని, 100 మంది అడ్మీషన్లు టార్గెట్ పెట్టుకున్నామని, నూతనంగా వచ్చిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## బడిబాటలో నో బ్యాగ్ డే

**ప్రజాపక్షం/రామన్నపేట** : బడిబాటలో భాగంగా నో బ్యాగ్ డే కార్యక్రమంలో శనివారం రామన్నపేట మండలం కుంకుడుపా ముల ప్రాథమిక పాఠశాలలో పీటీఏమ్ సమావేశం యోగా డే, గ్రీన్ హవర్, బాలసభ మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మొక్కలు నాటడం, వివిధ యోగా కార్యక్ర మాలు నిర్వహించడం. బాల సభలో సర్పంచ్ కార్తీక్ తల్లిదండ్రు లకు గ్రామ ప్రజలకు వినూత్నంగా విజ్ఞాపన చేశారు. 5వ తరగతి లోపు పిల్లలను మన బడిలోనే చేర్పించాలని లేదంటే మన బడిని కోల్పోయే ప్రమాదముందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్వంచ హరికిషన్, అంబటి ఉమారాణి నర్సింహ, పిచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.





## వ్యక్తి మృతదేహం లభ్యం

**ప్రజాపక్షం/చిట్యాలః** నల్లగొండ జిల్లా చిట్యాల పట్టణ పరిధిలోని హోటల్ 7 సమీపంలో 65వ నెంబర్ జాతీయ రహదారిపై లారీ క్లీనర్ మృతదేహాన్ని స్థానిక పోలీసులు శనివారం కనుగొన్నారు. వృత్తి రిత్యా లారీ క్లీనర్ అయిన లకేంద్ర(33) ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నో ప్రాంతానికి చెందిన వాడు. గత వారం రోజుల క్రితం లకేంద్ర లారీలలో క్లీనర్ పని కోసం ఇంటి నుండి బయలుదేరి జీవనం కొనసాగిస్తున్నాడు. రెండు రోజులుగా అతనికి సంభందించిన ఎలాంటి సమాచారం లేక పోవడంతో బంధువులు అతనిని వెతుక్కుంటూ చిట్యాలకు వచ్చారు. హోటల్ 7 దగ్గర లకేంద్ర మరణించి ఉండటాన్ని గమనించి స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రవికుమార్ తెలిపారు.

## పౌష్టికాహారం, ఆటపాటలతో విద్య



**ప్రజాపక్షం/నకిరేకల్ :** అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతోపాటు ఆటపాటలతో విద్య అందుతుందని ఐసిడిఎస్ సూపర్వైజర్ భవాని పేర్కొన్నారు. శనివారం మండలంలోని అంగన్వాడి కేంద్రం ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బడిబాట కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు రెండున్నర నుండి 5 సంవత్సరాల వయసు గల చిన్నారులను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలని కోరారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సునీత, ఏఎన్ఎంలు జయమ్మ, దుర్గ, టి చంద్రకళ హెల్త్ అసిస్టెంట్ తావారియా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## మాధవికి అంతర్జాతీయ యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం

**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** మండలం పోతిరెడ్డి పల్లి గ్రామం మాజీ సర్పంచ్ (20192024)గనగాని ఫౌండేషన్ చైర్మన్ గనగాని మాధవి మల్లేశం గౌడ్ సేవలను గుర్తిస్తూ అంతర్జాతీయ జర్మనీ పీస్ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో తమిళనాడు రాష్ట్రంలోని ఊటీ పట్టణంలో విశ్వవిద్యాలయం ప్రతినిధులు ప్రొఫెసర్ ,డాక్టర్ ఎన్ చల్లాద్రి వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఏ ప్రమోద్ రాజేందర్, చీఫ్ డైరెక్టర్ సౌత్ ఇండియా యు ఎన్ డాక్టర్ డి లక్ష్మీ కాంతం డైరెక్టర్ గొల్లపూడి వెంకట రత్నం చేతుల మీదుగా గనగని మాధవి మల్లేశం గౌడ్‌కి గౌరవ డాక్టరేట్ పట్టాను అందజేశారు.




## ఒత్తిడిని అధిగమించే ఆరోగ్య ప్రదాయిని యోగా

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** ఉరుకులు పరుగుల జీవితంలో ఒత్తిడిని అధిగమించి తిరిగి శక్తిని పొందే ఆరోగ్య ప్రదాయిని యోగా అని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బోధిధర్మ యోగ అండ్ హెల్త్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుడు సీత భాస్కర్ అధ్యక్షతన ప్రపంచ యోగా దినోత్సవం పురస్కరించుకొని శనివారం స్థానిక బాలాజీ ఫంక్షన్ హాల్ లో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే తో పాటు మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు వివిధ యోగాసనాలు, మెడిటేషన్ చేశారు. మండల వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల్లో పదవ తరగతిలో మెరిట్ మార్కులు సాధించిన విద్యార్థులకు శాలువాలు మెమొంటోలతో సత్కరించారు. అనంతరం ఎన్నికైన కౌన్సిలర్లు అందరికీ యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కొయ్యడ రజిని శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, అర్బన్ బ్యాంక్ చైర్మన్ తడక రమేష్, తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, ఎంపీడీవో విజయ, పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి, కౌన్సిలర్స్ సూరేపల్లి రాధిక రమేష్ పాల్గొన్నారు.



## రైతులను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం




**ప్రజాపక్షం/అడ్డగూడూరు :** రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా మోసం చేస్తున్నవని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి ఆరోపించారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి పంటను కొనుగోలు చేస్తామని హామిని ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు రైతులు పండించిన పంటలను కొనుగోలు చేయబోమని చెప్పడం ద్వారా రైతులను తీవ్ర నిరాశకు గురి చేస్తున్నార న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రైతు సమస్యల పరిష్కారానికి రూ.10 వేల కోట్లు సరిపోతాయని చెప్పిన ఆయన ఇప్పుడు అధికారంలో ఉండి రైతులను ఆదుకోలేకపోతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణశాఖ అధ్యక్షుడు నాగులపెల్లి దేవగిరి, మాజీ యంపిపి దర్శనాల అంజయ్య, సర్పంచ్‌లు పూజారి వనజ సైదులుగౌడ్, పాశం విష్ణువర్ధన్ రావు, చుక్క బాబు, ఉప సర్పంచ్ వరిగడ్డి లోకేష్, పట్టణశాఖ ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి రవి, మాజీ మండల కో ఆప్షన్ మెంబర్ మాథాను ఆంథోని పాల్గొన్నారు.

## బిఆర్ఒయులో అడ్మిషన్లకు శ్రీకారం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం (బీఆర్ఓయూ)లో 2026/27 విద్యా సంవత్సరానికి యూజి, పీజీ కోర్సుల అడ్మిషన్లు ప్రారంభమైనట్లు నల్లగొండ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ కుమార్ బొజ్జ తెలిపారు.శనివారం నల్లగొండలోని విశ్వవిద్యాలయ ప్రాంతీయ కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలోనే అత్యంత తక్కువ ఫీజుతో ఉన్నత విద్యను అందిస్తున్న విశ్వవిద్యాలయాలలో బీఆర్ఓయూ ఒకటని పేర్కొన్నారు. బీఏ, బీకాం, బీఎస్సి, ఎంఏ, ఎంకాం, ఎంఎస్సి తో పాటు పలు డిప్లొమా కోర్సుల్లో విద్యార్థులు ప్రవేశాలు పొందవచ్చన్నారు.విశ్వవిద్యాలయ వైస్‌చాన్సలర్ డాక్టర్ గంటా చక్రపాణి బాధ్యతలు చేపట్టిన తరువాత విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడేలా అనేక వినూత్న కోర్సులను ప్రవేశపెట్టారని తెలిపారు.ఉద్యోగం చేస్తూనే చదువుకునే వారికి,అలాగే చదువుకుంటూనే ఉద్యోగ అవకాశాలు పొందాలనుకునే వారికి అనుకూలంగా కోర్సులను రూపొందించారని చెప్పారు. ఇంటర్మీడియట్, రెండేళ్ల ఐటీఐ, ఓపెన్ ఇంటర్, 10+2 కోర్సులు పూర్తి చేసినవారు, అలాగే పాలిటెక్నిక్ కోర్సులు ఉత్తీర్ణులైన విద్యార్థులు డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలు పొందవచ్చన్నారు. ఆసక్తి గల విద్యార్థులు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకుని, తాము ఎంచుకున్న స్టడీ సెంటర్‌ను సంప్రదించాలని సూచించారు.

## న్యాయవాదుల కృషి అభినందనీయం

**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** లోక్ ఆదాలత విజయవంతానికి హుజూర్‌నగర్ న్యాయవాదులు చేసిన కృషి, కేసుల రాజీకి వారిచ్చిన సహకారం అభినందనీయమని సినియర్ సివిల్ జడ్జి నక్కా శ్యాంసుందర్ కొనియాడారు. శనివారం కోర్టు ప్రాంగణంలో జరిగిన జాతీయమెగాలోక్ ఆదాలత్‌లో ఆయన కక్షిదారులు, న్యాయవాదులు, బ్యాంక్ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక కుటుంబ వివాద కేసు పరిష్కారమైనట్లయితే ఆ కుటుంబ జీవనశైలి మారడమే కాకుండా దానికి అనుసంధానంగా ఉన్న మరో 4, 5 కేసుఉల రాజీ అవుతాయని, కుటుంబ వివాదాల కేసులను రాజీ చేసుకునే విధంగా భార్యభర్తలను ఒప్పించాలని న్యాయవాదులకు ఆయన సూచించారు. అలాగే బ్యాంకులకు చెల్లించాల్సిన బకాయిల విషయంలో బ్యాంకు అధికారులు వాయిదా పద్ధతులలో చెల్లించటానికి అనుమతించాలని కోరారు. అదనపు జూనియర్ సివిల్ జడ్జి అయేషా సరీన్ మాట్లాడుతూ దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసుల రాజీకి న్యాయవాదులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నారపరాజు శ్రీనివాసరావు, రమణారెడ్డి, ఉపాధ్యక్షుడు జక్కుల వీరయ్య, న్యాయవాదులు కాల్వ శ్రీనివాసరావు, మీసాల అంజయ్య, నగేష్ రాథోడ్, చనగాని అంజయ్య పాల్గొన్నారు.





## జనపనార పంటకు ప్రాధాన్యత

**ప్రజాపక్షం/చిట్యాలః** రైతులు జనపనార పంటను పండించడానికి ముందుకు రావాలని నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం, మండల వ్యవసాయాధికారి గిరిబాబులు రైతులకు సూచించారు. గ్రామంలో శనివారం జనపనార పంటపై పైలట్ ప్రాజెక్ట్ కింద రైతులకు ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు పాల్గొని మాట్లాడారు. జనపనార పంట ఎకరాకు 12 క్వింటాళ్ళ వరకు వస్తుందని, ఈ పంట పండించడం ద్వారా రైతులకు లాభసాటిగా ఉంటుందని తెలిపారు. పంట కొనుగోలుకు మార్కెట్ సౌకర్యం ఉందన్నారు. విత్తనాలను ఎలా విత్తాలి, సాగు మెలుకువలను ఈ సదస్సులో రైతులకు తెలియజేశారు. పంట పండించేందుకు ముందుకు వచ్చిన రైతులకు విత్తనాలను ఈ సందర్భంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయాధికారులు డాక్టర్ ప్రసన్న కుమార్, గుండె పద్మ, చంద్రశేఖర్, వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ రఘుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి నైపుణ్య శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :** నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి నైపుణ్య శిక్షణకు జలాల్పురంలోని స్వామి రామానంద తీర్థ గ్రామీణ యూనివర్సిటీలో ఆసక్తి అర్హత గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తోంది. జలాల్ పురంలోని ఈ యూనివర్సిటీ తెలంగాణ పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఉపాధి అధారిత సాంకేతిక శిక్షణా కార్యక్రమాలలో 3,6,2 నెలల స్వల్పకాలిక వ్యవధితో ఎస్ఎస్సి అర్హతతో కంప్యూటర్ హార్డ్వేర్, కంప్యూటర్ హార్డ్వేర్ సీసీటీవీ సెల్ఫోన్ రిపేరింగ్, ఆటోమొబైల్ ఇవి టూ వీలర్ సర్వీస్ టెక్నీషియన్స్,ఐటిఐ ఉత్తీర్ణతతో ఎలక్ట్రీషియన్ సోలార్ ఇన్స్టాలేషన్ లో శిక్షణకు దరఖాస్తులను కోరుతున్నారు. ఐటిఐ చేసిన వారికి ప్రాధాన్యం. శిక్షణ పూర్తి అయిన అభ్యర్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి ఉపాధి రంగంలో స్థిరపడేలా ప్రోత్సహించనున్నారు. శిక్షణ కాలంలో హాస్టల్ వసతి కల్పించబడును. వయస్సు 1835 సంవత్సరముల మధ్య ఉండాలి.ఆసక్తి గలవారు ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్, రెండు పాస్పోర్ట్ ఫోటోలు, ఆధార్ కార్డు, రేషన్ కార్డులతో 29న సోమవారం ఉ గం10 లకు సంస్థలో హాజరు కావాలని సంస్థ డైరెక్టర్ కిషోర్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మరిన్ని వివరాలకు సంబంధిత వెబ్సైట్‌ను గానీ లేదా 9133908000, 9133908111, 9133908222, 9948466111 ఫోన్ నెంబర్లకు సంప్రదించవచ్చు.

## మౌలిక వసతులు కల్పించాలి

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన మౌలిక వసతులు కల్పించి నాణ్యమైన విద్యను అందరికి అందుబాటులోకి తేవాలని. ప్రైవేట్ పాఠశాలల్లో విచ్చలవిడిగా వసూలు చేస్తున్న అధిక ఫీజులను తక్షణమే నియంత్రించాలని బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం డిమాండ్ చేశారు. శనివారం మండల విద్యాధికారి చత్రునాయక్‌కు బిఆర్ఎస్వి నియోజకవర్గ అధ్యక్షులు పల్లెపంగు నాగరాజు ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రాపోలు నవీన్‌కుమార్ మాట్లాడుతూ మండల కేంద్రంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు పెంచుతూ మధ్య తరగతి విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయని మండిప డ్డారు. ఈ కార్యక్రమంలో రామ్ సైదులు, తక్కెళ్ల నాగార్జున, వీరస్వామి, యడవెల్లి సున్నిరెడ్డి, మన్నెం దినేష్‌రెడ్డి, పోరెడ్డి రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్ పంపిణీ

**ప్రజాపక్షం/బీబీనగర్ :** మండలంలోని గూడూరు గ్రామానికి చెందిన మంద ముత్తయ్య అత్యవసర చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి రూ.2 లక్షల 50 వేలు చెక్కును భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి క్యాంప్ ఆఫీసులో లబ్ధిదారులకు పంపించేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి అలివేలు మంగా శ్రీనివాస్, ఉప సర్పంచ్ జానా సత్యనారాయణ, గ్రామ శాఖ అధ్యక్షులు పాలకుర శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో ఎరువులు

**ప్రజాపక్షం/చింతపల్లి :** రాబోయే వానాకాలం సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని చింతపల్లి మండలం లోని రైతులకు యూరియా, కాంప్లెక్స్, ఇతర ఎరువులు సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి శ్రావణకుమారి తెలిపారు. శనివారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఫర్టిలైజర్ యాప్ డౌన్‌లోడ్ చేసుకొని యూరియాను బుక్ చేసుకోవచ్చని ఆమె తెలిపారు. యూరియా బస్తాలను మీ సేవా కేంద్రాల ద్వారా కూడా బుక్ చేసుకోవచ్చని, రైతు వేదికల వద్ద ఏఇఓల సహాయం పొందవచ్చన్నారు. రైతులు ప్రభుత్వం సూచించిన ఏడు రకాల సన్నధాన్యం వంగడాలను మాత్రమే సాగు చేయాలని, మంగళవారం నుండి రైతు వేదికలలో సీడ్ మేళా నిర్వహించబడుతుందన్నారు.

## ప్రభుత్వ పాఠశాల సందర్శన

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం బండకొత్తపల్లి గ్రామ ప్రభుత్వ పాఠశాలను శనివారం సర్పంచ్ గద్వాల ఉపేందర్ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం ఉంచి గత సంవత్సరం నుండి పిల్లలను పాఠశాలకు పంపిస్తున్న ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలిపారు. బండకొత్తపల్లి ప్రభుత్వ పాఠశాలను నియోజకవర్గంలోనే ఆదర్శ పాఠశాలగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని ఈ ప్రయాణంలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు సహకరించి నాపై ఉంచిన నమ్మకాన్ని కొనసాగించాలని అన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సెక్రటరీ నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

## బాలసభలు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి



**ప్రజాపక్షం/నకిరేకల్ :** విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాల పెంపొందనకు బాలసభలు దోహదపడతాయని నకిరేకల్ మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు. శనివారం స్థానిక పాఠశాలలో నిర్వహించిన బాలసభలో ఆయన మాట్లాడారు.విద్యార్థులే వక్తలు, నిర్వాహకులుగా వ్యవహరించిన ఈ కార్యక్రమానికి 9వ తరగతి విద్యార్థి పుట్టం నీల్‌కుమార్ అధ్యక్షత వహించాడు. ఈ సందర్భంగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ కర్నాటి లింగయ్య రచించిన 'కర్నాటి కథలు' పుస్తకాన్ని 10వ తరగతి విద్యార్థిని చనగాని నందిని ఆవిష్కరించగా, 20 మంది విద్యార్థులు పుస్తకంపై సమీక్షలు చేశారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు డాక్టర్ సాగర్ల సత్తయ్య, నర్రా వెంకట్‌రెడ్డి, లొట్లపల్లి కోటయ్య, నూకల జానయ్య తదితరులు పాల్గొన్నారు.

## భద్రారెడ్డి మృతి బాధాకరం

**ప్రజాపక్షం/నడిగూడెం:** బీరవల్లి బద్రారెడ్డి ఆకాల మృతి బాధకరమని సర్పంచ్ దున్న శ్రీనివాస్ తెలిపారు. నడిగూడెం మండల కేంద్రానికి చెందిన బీరవల్లి భద్రారెడ్డి శనివారం ఆకాల మృతి చెందడంతో ఆయన నివాసంలో మృతిని పార్థివ దేహంపై పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో దున్న లింగయ్య, నాయకులు యలక వెంకటరెడ్డి, కొప్పుల శేఖర్ రెడ్డి, రణబోతు శ్రీనివాసరెడ్డి, సురేందర్‌రెడ్డి, షేక్ మౌలాన, తరుణ్‌రెడ్డి, పాలకి రవి పాల్గొన్నారు.

## వానాకాలం సీజన్ యూరియా, ఎరువుల సరఫరాపై సమీక్ష



**ప్రజాపక్షం/దేవరకొండ;** రాబోయే వానాకాలం(ఖరీఫ్) సాగు సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని దేవరకొండ నియోజకవర్గంలోని రైతులకు యూరియా, కాంప్లెక్స్ ఎరువులు మరియు ఇతర వ్యవసాయ అవసరాలు ఎలాంటి కొరత లేకుండా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ వ్యవసాయ, మార్కెటింగ్ శాఖల అధికారులను ఆదేశించారు. నియోజకవర్గ కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక సమీక్షా సమావేశంలో ఆయన అధికారులతో ఎరువుల లభ్యత, నిల్వలు మరియు సరఫరా వ్యవస్థపై విస్తృతంగా చర్చించారు. ఈసందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ రైతాంగం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముక అని, రైతులు సాగు పనుల్లో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతోందని తెలిపారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందే అవసరమైన యూరియా, కాంప్లెక్స్ ఎరువులను అన్ని మండల కేంద్రాల్లో అందుబాటులో ఉంచాలని సూచించారు. నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రాలు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు సేవా కేంద్రాలు మరియు ప్రభుత్వ అనుమతి పొందిన ఎరువుల డీలర్ల వద్ద సరిపడా యూరియా, కాంప్లెక్స్ ఎరువుల నిల్వలను ముందుగానే సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. వానాకాలం సాగు పనులు ప్రారంభమైన తర్వాత ఎరువుల కొరత ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికతో సరఫరా వ్యవస్థను పటిష్టం చేయాలని, ప్రతి గ్రామంలోని రైతులకు అవసరమైన ఎరువులు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈసమావేశంలో వ్యవసాయశాఖ అధికారులు, మార్కెటింగ్ శాఖ అధికారులు , సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు

**ప్రజాపక్షం/గుండాల;** రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఆది సాయన్న కోరారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన పత్తి విత్తనాలు, ప్రభుత్వం సూచించిన నూతన వరి వంగడాలను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మారుమూల మండలం అయిన గుండాల రైతులను నాణ్యత లేని పత్తి, వరి విత్తనాలను దుకాణాదారులు అంటగట్టే ప్రమాదం ఉన్నందున మండల వ్యవసాయ అధికారులతో రైతులకు అవగాహన కల్పించి, రైతులకు కావాల్సిన విత్తనాల రకాలను వారికి అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామాలకు వచ్చి పత్తి, వరి విత్తనాలను అమ్మే వారిని నమ్మి మోసపోవద్దని ఆయన సూచించారు. ప్రభుత్వ గుర్తింపు ఉన్న ఫర్టిలైజర్ దుకాణాలలో మాత్రమే విత్తనాలను కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని ప్రభుత్వం నేరవేర్చాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా కాలయాపన



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆలేరు మాజీ ఎంఎల్‌ఏ బూడిద భిక్షమయ్యగౌడ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతున్నా నేటికి కేంద్రాల్లోని ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తుందని విమర్శించారు. రైతులు నేటికి కేంద్రాల వద్దే ఉంటూ రాత్రింబవళ్లు తేడా కేంద్రాల వద్దే పడిగాపులు కాస్తున్నారని కానీ ఇప్పటికి రైతుల వద్ద నుండి ప్రభుత్వం, అధికారులు మాత్రమే ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని అన్నారు. ఇప్పటికే రుతుపవనాల ప్రభావంతో వర్షాలు పడుతున్న నేపథ్యంలో కేంద్రంలో ఉన్న ధాన్యం పూర్తి స్థాయిలో తడిసి మొలకెత్తున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామకృష్ణరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు ఖలీల్, సర్పంచ్‌లు మహేందర్, సుధాకర్, కవిత శ్రీనివాస్, మహేష్, బాల్‌రెడ్డి, రాజీరెడ్డి నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ విద్యార్థుల సామాజిక బాధ్యత

**ప్రజాపక్షం/రామన్నపేట :** కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ (సిజీఆర్) వ్యవస్థాపక అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని మునిపంపుల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం,సీజీఆర్ ప్రతినిధి దామెర ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు,ఉపాధ్యాయులు పాల్గొని పాఠశాల ఆవరణలో వివిధరకాల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వెంకటేశం మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, మొక్కలు నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ముఖ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దొడ్డి స్వామి, ఉపాధ్యాయులు త్రివేణి కుమార్, గంటిపాక శివ కుమార్, బూడిద యశ్వంత్, విద్యార్థులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## పాఠ్యపుస్తకాలు పంపిణీ

**ప్రజాపక్షం/మెల్లచెరువు:** ప్రభుత్వం నుండి పంపిణీ చేసిన ఉచిత పాఠ్యపుస్తకాలను హేమ్లతండాలోని ఎంపియు పిఎస్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గ్రామ సర్పంచ్ భూక్య అరుణ రమేష్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ కార్పోరేట్ పాఠశాలలో మాదిరిగా వేల రూపాయల ఖర్చుపెట్టాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వ బడులలో కూడా అన్ని సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. ఒక్కొక్క విద్యార్థికి ప్రభుత్వం ఎనిమిది వేల రూపాయలు ఖర్చు చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు రంగలీబాబు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.







## మద్దిరాల ఫెర్టిలైజర్ షాప్ లైసెన్స్ సస్పెండ్

**ప్రజాపక్షం/నూతనకల్ (మద్దిరాల) :** అధిక ధరలకు యూరియా విక్రయించినందు స్వర్ణ ఫెర్టిలైజర్ అండ్ పెస్టిసైడ్స్ షాప్ లైసెన్స్‌ను జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సస్పెండ్ చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఫెర్టిలైజర్ డీలర్స్ ఎవరైనా రైతుల నుంచి అధిక ధరలకు విక్రయిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో రైతులకు సరిపడా యూరియాను అందజేయడానికి ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేసిందన్నారు. సూర్యాపేట జిల్లాలో 18,845 మెట్రిక్ టన్నుల యూరియా నిల్వ ఉందన్నారు. వాగన్‌ల ద్వారా రోడ్ మూమెంట్ ద్వారా యూరియా నిరంతరం సరఫరా అవుతుందని కాబట్టి రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఏ రమేష్ బాబు, మండల వ్యవసాయ అధికారిని పాల్గొన్నారు.

## 'సర్' కార్యక్రమాన్ని పార్టీ బలోపేతానికి కీలకంగా భావించాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** సర్ కార్యక్రమాన్ని పార్టీ సంస్థాగత బలోపేతానికి కీలకంగా భావించి, బూత్ స్థాయి నుంచి శక్తికేంద్ర స్థాయి వరకు సమన్వయంతో పనిచేసి పార్టీని మరింత బలోపేతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి, సర్ జోనల్ ఇంచార్జ్ కరణం పరిణిత, స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ మల్లికారావు అన్నారు. శనివారం జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షురాలు చల్ల శ్రీలత రెడ్డి అధ్యక్షతన సర్ జిల్లా కార్యాచరణ ప్రణాళిక సమావేశం, వికసిత్ భారత్ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా హాజరై ప్రసంగించారు. ప్రతి కార్యకర్త పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతోపాటు రాబోయే రాజకీయ కార్యక్రమాల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడియం రామచంద్రయ్య, బొబ్బా భాగ్యారెడ్డి, రంగినేని రుక్మారావు, బందారు కవిత, జిల్లా పదాధికారులు, సర్ జిల్లా కన్వీనర్, సర్ జిల్లా టోలి పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలో అధికఫీజుల నియంత్రణ అమలు చేయాలి

**ప్రజాపక్షం/దేవరకొండ;** ప్రైవేట్ పాఠశాలలు అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయి. వాటిని వెంటనే నియంత్రించాలని బిఆర్‌ఎస్‌వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ కోరారు. శనివారం బిఆర్‌ఎస్‌వి ఆధ్వర్యంలో మండల విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు ప్రైవేట్ స్కూల్‌లో చదివించాలనే ఆశ ఉంటుందని కానీ ప్రైవేట్ స్కూల్ యజమానులు ఫీజులు విపరీతంగా పెంచి, విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు సరిగ్గాలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని వాటిని కూడా వెంటనే పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో బిఆర్‌ఎస్‌వి ఆధ్వర్యంలో పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో బిఆర్‌ఎస్‌వి మండల అధ్యక్షులు లక్ష్మణ్, జమీర్‌బాబా, హరికృష్ణ, ఆంజనేయులు, రాజేష్, రాఖీ, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు దూడ మృతి



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మండలంలోని తేర్యాలలో కనుకునూరు రమేష్‌కు చెందిన ఆవు దూడ పిడుగుపాటుకు మృతి చెందింది దూడ విలువ సుమారు రూ.40 వేల వరకు ఉంటుందని ప్రభుత్వం తనను ఆదుకోవాలని రమేష్ కోరారు.



## ఉపాధి కూలీలకు 100 రోజుల పని కల్పించాలి

**ప్రజాపక్షం/నడిగూడెం:** ఉపాధి కూలీలు 100 రోజుల పని దినాలు పూర్తి చేసుకునే విధంగా పనులు కల్పించాలని నడిగూడెం సర్పంచ్ దున్న శ్రీనివాస్ కోరారు. శనివారం మండల కేంద్రంలోని చౌదరి చెరువులో చేపట్టిన చెరువు పూడిక తీత పనులను ఉపాధి హామీ సోషల్ ఆడిట్ డిఆర్‌పి డి.నరేష్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా డిఆర్‌పి నరేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నిబంధన మేరకు కూలీలు పనిచేయాలని కోరారు. పని ప్రదేశంలో కూలీలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ పద్మకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఉమరాణి, టిఎ బాల్నె అంజిరెడ్డి, వార్డు సభ్యులు దున్న లింగయ్య, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

## ఒత్తిడి లేని పాఠశాల విద్య

**ప్రజాపక్షం/త్రిపురారం** :మండలంలో బెజ్జి కలుగ్రామంలో అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాఅంగన్వాడి బాట కార్యక్రమం శనివారం అంగన్వాడి సిబ్బంది ఘనంగా నిర్వహించారు. అంగన్వాడి కేంద్రాలను మరింత బలోపేతం చేయడం, చిన్నారులకు నాణ్యమైన ప్రాథమిక విద్య పోషకాహారం అందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీవిజయలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ఆమెమాట్లాడుతూ ఒత్తిడి లేని ఆటపాటల విద్య అంగన్వాడిలోనే సాధ్యమని పిల్లల తల్లిదండ్రులకు తెలియజేశారు. మూడు సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారినిఅంగన్వాడీలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఉబ్బపల్లి సతీష్,ఉప సర్పంచ్ బాల్తి రామకృష్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు జొన్నలగడ్డ సైదులు,నాగరాణి పాల్గొన్నారు.

## ముగిసిన అన్న అక్క ఇంటర్న్‌షిప్ ప్రోగ్రాం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అన్న అక్క ఇంటర్న్‌షిప్ ప్రోగ్రామ్ స్థానిక కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం ముగిసింది. రెండు రోజుల పాటు సాగిన ఈ కార్యక్రమంలో భాగంగా ఆఖరి రోజున మెంటార్‌షిప్ ట్రైనర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.రత్తయ్య విద్యార్థులకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌కు సంబంధించిన వివిధ అంశాలపై ప్రత్యేక తరగతులు నిర్వహించారు. అనంతరం విద్యార్థుల నుండి ఫీడ్‌బ్యాక్ ఫారాలను పూర్తి చేయించారు. ఈ ముగింపు వేడుకల్లో కళాశాల ప్రిన్సిపల్ భీమార్జున్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి1 డాక్టర్ పి.శివకృష్ణ, నోడల్ అధికారి2 శ్రీమతి నాగరేఖా రాణి పాల్గొని నేటి సమాజంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పాత్ర ఎంతగానో ఉందని తెలిపారు. అనంతరం ఈ ప్రోగ్రామ్ ట్రైనర్ అయిన అసిస్టెంట్ ప్రొఫెసర్ పి.రత్తయ్యను ప్రిన్సిపల్, నోడల్ అధికారులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించారు.



# వర్షాకాల సవాళ్లను ఎదుర్కొనేందుకు సన్నద్ధం

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** రానున్న వర్షాకాలంలో భారీ వర్షాలు,నీటి నిల్వలు,డ్రైనేజీల పొంగిపొర్లడం, చెట్లు కూలిపోవడం, రోడ్లు దెబ్బతినడం, తాగునీటి సరఫరా అంతరాయాలు, విద్యుత్ సమస్యలు ఇతర అత్యవసర పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ సమగ్ర కార్యాచరణ ప్రణాళికను సిద్ధం చేసిందని కమిషనర్ బి.శరత్ చంద్ర పేర్కొన్నారు.శనివారం నగర మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూప్రజల భద్రత,ఆస్తుల రక్షణ అత్యవసర పరిస్థితుల్లో తక్షణ సహాయ చర్యల కోసం 24 గంటల మాన్సూన్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడంతో పాటు నగరాన్ని టౌన్1 టౌన్2 ప్రాంతాలుగా విభజించి ప్రత్యేక రెస్క్యూ బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ బృందాలలో వార్డు అధికారులు, శానిటరీ జవాన్లు, వాటర్ సప్లై సిబ్బంది, ఎలక్ట్రిషియన్ సిబ్బంది, హరితహారం బృందాలు, ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, శానిటేషన్ విభాగాల అధికారులు,సిబ్బంది సహా 150 మందికి పైగా సిబ్బంది పాల్గొంటున్నారనీ వివరించారు.వర్షాకాలంలో నీటి నిల్వలు ఏర్పడకుండా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికతో అధికారులు, సిబ్బంది పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

# రైతులకు వెన్నుపోటు పొడిచిన ప్రభుత్వం



**ప్రజా పక్షం/నకిరేకల్ :** దేశానికే వెన్నుముకగా ఎదిగిన తెలంగాణ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా వెన్నుపోటు పొడిచిందని నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.శనివారం స్థానిక సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఆయన విలేకరులతో మాట్లాడారు. కేంద్రం చెప్పిన కోటా వరకు మాత్రమే పంటలు కొంటాం తప్ప రాష్ట్ర ప్రభుత్వం అదనంగా ఒక్క గింజ కూడా కొనదని చెప్పడం రైతులకు మరణశాసనమేనని మండిపడ్డారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన అసమర్థతతో పదేళ్ల పండుగలాంటి వ్యవసాయాన్ని మళ్లీ సమైక్య రాష్ట్రం నాటి సంక్షోభంలోకి నెట్టేశారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రైతులు పండించే ప్రతి పంటను చివరి గింజ వరకూ కొనుగోలు చేయకపోతే ప్రజలను ఏకం చేసి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో జంగ్ సైరన్ మోగించి పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు.ఈసమావేశంలోమాజీ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, పిఎసిఎస్ మాజీ చైర్మన్ పల్ రెడ్డి మహేందర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, సర్పంచ్ బంటు రవి, నాయకులు గుండగొని జంగయ్య గౌడ్ పాల్గొన్నారు.

# నీట్-2026 రీ-ఎగ్జామ్‌కు పటిష్ట భద్రత



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** ఈనెల 21న నిర్వహించనున్న నీట్2026 రీఎగ్జామినేషన్‌ను ప్రశాంతంగా,పారదర్శకంగా, సురక్షితంగా నిర్వహించేందుకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని అడిషనల్ ఎస్‌పి రమేష్ తెలిపారు.శనివారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్‌పి అధికారులు, సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ మార్గదర్శకాల ప్రకారం ఎలాంటి అవకతవకలు, భద్రతా లోపాలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు.జిల్లాలో మొత్తం 7 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని, ప్రతి కేంద్రం వద్ద తగిన సంఖ్యలో పోలీసులను నియమించామని తెలిపారు. పరీక్ష కేంద్రాల పరిసరాల్లో అనుమానాస్పద వ్యక్తులపై నిఘా, సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉంటుందన్నారు. అనుమతి లేని వ్యక్తులను కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. అభ్యర్థులు మధ్యాహ్నం 1:30 గంటల లోపు కేంద్రాలకు చేరుకోవాలని, ఆ తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించబోమన్నారు. పరీక్ష రోజు నల్లగొండ జిల్లా కేంద్రంలోని అన్ని జిరాక్స్ కేంద్రాలు మూసివేస్తామని, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు.ఈ సమీక్ష సమావేశంలో నల్లగొండ డిఎస్‌పి కె. శివరాం రెడ్డి, టూ టౌన్ సీఐ రాఘవరావు, వన్ టౌన్ సీఐ రాజశేఖర్ రెడ్డి, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, నార్కట్‌పల్లి సీఐ సురేష్, వివిధ పోలీస్ స్టేషన్ల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# బిఎల్‌ఓలకు ఓటర్ నమోదుపై శిక్షణ..




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తప్పులు లేని, పరిపూర్ణమైన ఓటర్ల జాబితాను తయారు చేయడమే లక్ష్యంగా బీఎల్‌ఓలు పనిచేయాలని సహాయ ఓటర్ నమోదు అధికారి పి.శ్రీనివాస్ అన్నారు. ఆర్డీఓ రమణారెడ్డి ఆదేశాల మేరకు శనివారం మిర్యాలగూడలోని కేఎన్ఎమ్ డిగ్రీ కళాశాల నందు మండల, మున్సిపాలిటీ పరిధిలోని బూత్ లెవెల్ ఆఫీసర్స్, సూపర్వైజర్లకు ఓటర్ల నమోదు, మార్పులు, చేర్పులపై ప్రత్యేక సమగ్ర సర్వే శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బీఎల్‌ఓ తమ పరిధిలోని ఓటర్ల ఇళ్లకు వెళ్లి గణన ఫారాలను పంపిణీ చేయాలని, సేకరించిన వివరాలను ఈసీఐ నెట్ యాప్ నందు నమోదు చేయాలని సూచించారు. కొత్త ఓటర్ల నమోదుకు ఫామ్ 6, మార్పులు చేర్పుల కొరకు ఫామ్ 8 ఉపయోగించాలన్నారు. ఓటర్ల నమోదుకు సంబంధించి కాలపరిమితి ఆధారంగా నియమాలను పాటించాలన్నారు. 1987కు ముందు నమోదైన వారికి స్వీయ గుర్తింపు కార్డు, 19872004 మధ్య వారికి స్వీయ కార్డుతో పాటు తల్లి లేదా తండ్రి ఆధారం, 2004 తర్వాత నమోదైన వారికి స్వీయ కార్డుతో పాటు తల్లి, తండ్రి ఇద్దరి ఆధార పత్రాలు తప్పనిసరిగా జత చేయాలని వివరించారు. ఎన్నికల సంఘం నియమావళిని అనుసరించి ఈ సర్వే సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల నాయబ్ తహసీల్దార్ నాగమణి, సతీష్, మాస్టర్ ట్రైనర్స్ గుడిపాటి కోటయ్య, పోలబోయిన జనార్ధన్, అంబటి శ్రీను, ఉస్మాన్, కార్యాలయ సిబ్బంది రామకృష్ణ, కృష్ణయ్య, పవన్, సూపర్వైజర్లు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.



## మంత్రికి కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్:** రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ శనివారం నల్లగొండలోని మంత్రి క్యాంపు కార్యాలయం (ఇందిరా భవన్)లో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం (బొకే) అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను ఎలాంటి ఆటంకాలు లేకుండా,రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా సమర్థవంతంగా నిర్వహించి త్వరితగతిన పూర్తి చేయించినందుకు మంత్రి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తీసుకున్న చర్యలు, అధికార యంత్రాంగం సమన్వయంతో పనిచేయడం వల్ల ధాన్యం కొనుగోళ్లు సజావుగా పూర్తయ్యాయని ఆయన పేర్కొన్నారు. రైతులకు మద్దతు ధర అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని, భవిష్యత్తులో కూడా రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ పీఏసీఎస్ చైర్మన్ ఆలకుంట్ల నాగరత్నం రాజు, తిప్పర్తి పీఏసీఎస్ చైర్మన్ పాశం సంపత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమం స్నేహపూర్వక వాతావరణంలో జరిగింది.

## బిఎల్‌ఏలు సమర్థవంతంగా పని చేయాలి



**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి:** ఎన్నికల సంఘం చేపట్టనున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భారతీయ జనతా పార్టీ తరఫున నియమితులైన బిఎల్‌ఏ2లు కీలక పాత్ర పోషించాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి,హుజూర్‌నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండలంలో బీజేపీ తరఫున బిఎల్‌ఏ2ల నియామక కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఈ నెల 25 నుంచి చేపట్టనున్న సర్ కార్యక్రమం ద్వారా ఓటరు జాబితాలోని లోపాలను సరిదిద్దడం, మరణించిన లేదా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారి పేర్లను తొలగించడం, కొత్తగా అర్హత సాధించిన ఓటర్ల పేర్లను నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ అసెంబ్లీ ఇంచార్జి నకిరెకంటి మొగిలయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న,మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్, కొరివి శంకర్,నడింపల్లి శ్రవణ్ కుమార్,మునుకుంట్ల గణేష్,నోముల రాజు,వడ్డెగోని రామలింగం,పాలకూర రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజుల దోపిడిని అరికట్టాలి

**ప్రజా పక్షం/నకిరేకల్ :** ప్రైవేటు విద్యాసంస్థల్లో అధిక ఫీజులు, విద్యా సామగ్రి బలవంతపు విక్రయాలతో తల్లిదండ్రులపై ఆర్థిక భారం మోపుతున్నాయని డీవైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ ఆరోపించారు. శనివారం నకిరేకల్‌లో జరిగిన డీవైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.పాఠశాలలు, కళాశాలలు పుస్తకాలు, నోట్‌బుక్స్, పెన్నులు, టైలు, బెల్టులు, షూస్ తదితర వస్తువులను నిబంధనలకు విరుద్ధంగా తమ ప్రాంగణాల్లోనే అధిక ధరలకువిక్రయిస్తున్నాయని విమర్శించారు.ఈవ్యవహారంపై ప్రభుత్వం, విద్యాశాఖ అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించి, నిబంధనలు ఉల్లంఘిస్తున్న విద్యాసంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫీజు నియంత్రణ కమిటీలను సమర్థంగా పనిచేయించి, విద్యను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.ఈసమావేశంలో ఆసంఘం నాయకులు బొడ్డుపల్లి నరేష్,కన్నెబోయిన వీరేశం,శివ,దాసరి శంకర్,ఆదిమల్ల జ్యోతి బసు,ఆదిమల్ల భగత్, రామకృష్ణ పాల్గొన్నారు



## రాజీ పడితే రాజమార్గం

**ప్రజాపక్షం/ఆలేరు** : క్షణికావేశంలో జరిగిన తప్పులను సరిదిద్దుకోవాలని, లోక్ అదాలత్ ద్వారా రాజీ పడితే ఇరువురికి రాజమార్గమేనని ఆలేరు జూనియర్ సివిల్ జడ్జి ఆర్ అజయ్ కుమార్ అన్నారు. జాతీయ లోక్ అదాలతను పురస్కరించుకొని శనివారం ఆలేరు పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రాంగణంలో కక్షిదారులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ ద్వారా రాజీ పడిన వ్యక్తులకు ఆ కేసులకు సంబంధించి అప్పీలుకు అవకాశం ఉండదన్నారు. ఈ సందర్భంగా ఆలేరు కోర్టులో 122 కు పైగా సివిల్ క్రిమినల్ కేసులు పరిష్కారమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఏపీపీ ఉమేరా సిద్ధికి, లో అదాలత్ సభ్యుడు రవికుమార్, ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కే.వి ప్రసాద్, న్యాయవాదులు భీమ గాని శ్రీనివాస్, వంగరి శివకుమార్, తోటకూర రాజు, రావుల రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

రాజీ మార్గమే రాజమార్గం

## కేసుల సత్వర పరిష్కారానికి లోక్ అదాలత్ మార్గం



**ప్రజాపక్షం/కోదాడ:** దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి లోక్ ఆదాలత్ చక్కటి మార్గమని సీనియర్ సివిల్ జడ్జి, మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ కె.సురేష్ అన్నారు. శనివారం కోదాడ కోర్టులో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఉమర్‌తో కలిసి జాతీయ లోక్ ఆదాలత్‌ను ప్రారంభించి మాట్లాడారు. రాజీమార్గమే రాజమార్గమని కక్షలు పట్టింపులకు పోయి కక్షిదారులు నష్టపోవద్దని సూచించారు. కోదాడ కోర్టులో క్రిమినల్ కేసులు 48, సివిల్ 8, బ్యాంకు కేసుల రికవరి రూపంలో 24 పరిష్కరించారు. బ్యాంకు కేసుల రికవరి రూపంలో 10 లక్షలు వసూలు చేశారు. అడ్మిషన్ కేసులు 86, పిట్టి కేసులు 976 పరిష్కరించి 4 లక్షల 77వేల రూపాయల ఫైన్ రూపంలో వసూలు చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మినారాయణ రెడ్డి, ఉపాధ్యక్షులు గట్ల నర్సింహరావు, కార్యదర్శి రామకృష్ణ, జాయింట్ సెక్రటరీ జానిపాషా, ట్రెజరర్ వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు మేకల వెంకట్రావ్, పాలేటి నాగేశ్వరరావు, పోలీసులు పాల్గొన్నారు.

## పాఠ్య పుస్తకాల పంపిణీ

**ప్రజాపక్షం/రామన్నపేట** : రామన్నపేట మండలం నీర్నెముల గ్రామ సర్పంచ్ కందిమల్ల గోపాల్ రెడ్డి ప్రభుత్వ పాఠశాల నందు విద్యార్థులకు నూతన పాఠ్య పుస్తకాలు అందజేసినారు. ప్రభుత్వ పాఠశాల ద్వారా మాత్రమే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపినారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయం నందు గ్రామపంచాయతీ సిబ్బందికి సానిటైజేషన్ కిట్ అందజేసినారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మి , హెడ్మాస్టర్ రవి,ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, లింగస్వామి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు మాజీ వార్డ్ మెంబర్ నోముల ప్రవీణ్, చలమల్ల గోవర్ధన్, పాల్గొన్నారు.



## వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టి రైతు బతుకును ఛిద్రం చేశారు




**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టి రైతు బతుకును ఛిద్రం చేసిందని మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ సింహారెడ్డి ఆరోపించారు. శనివారం పట్టణంలోని రెడ్డి కాలనీలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదేళ్లపాటు ధీమాగా, ధైర్యంగా బతికిన రైతును మళ్లీ ఉమ్మడి రాష్ట్రం నాటి కష్టాలలోకి నెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. పక్కనే గోదావరి, కృష్ణా నదులు పారుతున్నా సాగునీటి వసతి లేదు కరెంటుకు దిక్కులేక, కాలిపోయే మోటర్లు, పేలిపోయే ట్రాన్స్ఫార్మర్లతో రైతాంగం తల్లడిల్లుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ సారథ్యంలో మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీసి భూగర్భ జలాలను పెంచారని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 45 లక్షల ఎకరాలకు సాగు నీటి వసతి కల్పించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, రంగారెడ్డి, మోషన్ అలీ, కరుణాకర్ రెడ్డి, దుర్గంపూడి నారాయణ రెడ్డి, నల్లమోతు సిద్ధార్థ, బాబయ్య, బైరం సంపత్, మట్టపల్లి సైదులు యాదవ్, కుందూరు వీర కోటిరెడ్డి పాల్గొన్నారు

## తెలంగాణ సంస్కృతికి ప్రతిబింబంగా కళా ప్రదర్శనలు

**ప్రజాపక్షం/నందికొండ:** తెలంగాణ పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్‌లో నిర్వహిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, పర్యాటక శాఖ ప్రధాన కార్యదర్శి వాణి ప్రసాద్, మేనేజింగ్ డైరెక్టర్ గౌతమి ఆదేశాల మేరకు రాష్ట్రంలోని సోమశిల, కాకతీయ, భద్రాచలం, నాగార్జునసాగర్ పర్యాటక కేంద్రాల్లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాల్లో భాగంగా శనివారం నాగార్జునసాగర్‌లోని బుద్ధవనం ప్రాంగణంలో విజయ విహార్ మేనేజర్ కిరణ్ కుమార్, బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ ఆఫీసర్ రవిచంద్ర ఆధ్వర్యంలో హుజూర్‌నగర్‌కు చెందిన మహిళా డప్పు కళాకారులు ఆకట్టుకునే ప్రదర్శనలు ఇచ్చారు. తెలంగాణ జానపద కళారూపాలను ప్రతిబింబించే ఈ కార్యక్రమాలు సందర్శకులను అలరించాయి.నాగార్జునసాగర్ సందర్శనకు వచ్చే పర్యాటకులు తెలంగాణ టూరిజం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సాంస్కృతిక ప్రదర్శనలను అభినందిస్తూ, ఇలాంటి కార్యక్రమాలు పర్యాటక కేంద్రాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు.




## తృటిలో తప్పిన పెను ప్రమాదం



**ఎమ్మార్సీ భవనంలోకి దూసుకెళ్లిన టిప్పర్ లారీ**

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : కంకరలోడ్‌తో వెళ్తున్న టిప్పర్ లారీ అదుపుతప్పి ఎమ్మార్సీ భవనంలోకి దూసుకెళ్లి పల్టీ కొట్టడంతో, అటు పక్కణ్ణే, ప్రభుత్వ పాఠశాల, ప్రయిమరి స్కూల్ పిల్లలకు, ఇటు ఎమ్మార్సీ భవనంలో విధుల్లో ఉన్న ఉద్యోగులు, సిబ్బందికి తృటిలో పెను ప్రమాదం తప్పిన ఘటన యాదాద్రిభువనగిరి జిల్లా తుర్కపల్లి మండల కేంద్రంలో శనివారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే శనివారం ఉదయం సమయంలో తుర్కపల్లి వైపునుండి యాదగిరి గుట్ట రూట్ లో కంకర లోడ్ తో వెళ్తున్న టిప్పర్ లారీ, ప్రభుత్వ పాఠశాల వద్దకు రాగానే అదుపుతప్పి పక్కణ్ణే ఉన్న ఎమ్మార్సీమండల విద్యావనరుల కేంద్రం ప్రహరీ గోడను ఢీకొట్టి లోపల పల్టీకొట్టిందని,అప్పటివరకు కాంపౌండ్ లోపల,గేట్ దగ్గరనే ఎమ్మార్సీ సిబ్బంది అక్కడే నిలబడి ఉన్నారని,కొద్ది నిమిషాల్లోనే లారీ దూసుకొచ్చి బిల్డింగ్ ను తాకుతూ పల్టీకొట్టిందని,కిటికీ లోపలి నుండి కంకర ఆఫీస్ కార్యాలయంలోకి పడిపోయిందని సిబ్బంది భయభ్రాంతులకు గురయ్యారు.కాగా చుట్టుపక్కల ఈ ఘటనను చూసిన స్థానికులు మాట్లాడుతూ ఆర్టిఓ అధికారులు లారీని ఆపడానికి కారును అడ్డుపెట్టి లారీని ఆపమని చెప్పడంతో,వెంటనే భయంతో లారీ డ్రైవర్ లారీని వదిలి దుంకి పారిపోయే క్రమంలో లారీ అదుపుతప్పి పల్టీ కొట్టినట్లు స్థానికులు తెలిపారు. ఏది ఏమైనా యాదగిరిగుట్ట, తుర్కపల్లి రోడ్డు గుండా లారీలు అధిక సంఖ్యలో ప్రయనిస్తున్నాయని,అధికవేగంతో ప్రయాణిస్తూ గ్రామస్తులను, ప్రజలను భయానికి గురిచేస్తున్నారని, అధికారులు. లారీల వేగాన్ని నియంత్రించి, ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

## కంఠ మహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవంలో మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**ప్రజాపక్షం/చండూరు/గట్టుప్పల:** గట్టుప్పల మండలం నామపురం గ్రామంలో జరిగిన శ్రీ కంఠ మహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవవానికి మాజీ మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు శ్రీనివాసులు గౌడ్‌కు స్వామి వారి తీర్థప్రసాదములు అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కల్లు గీత కార్పోరేషన్ మాజీ చైర్మన్ పల్లె రవికుమార్ గౌడ్, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, చండూరు మాజీ ఎంపిపి పల్లె కళ్యాణీరవికుమార్ గౌడ్ , సర్పంచ్‌ల సంఘం నాయకులు సుర్వి యాదయ్య గౌడ్ , బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోటకూరి శంకర్ యాదవ్ , మాజీ సర్పంచ్ చెనగాని సాయిలు గౌడ్ , శేఖర్ గౌడ్, నవీన్ గౌడ్, రావుల మారయ్య, సుర్వి రాజు, జాజుల బాలరాజు గౌడ్ పాల్గొన్నారు.





## అగ్రనేతల సేవలు ఆదర్శప్రాయం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీఎల్పీ మాజీ నేత, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డిలు చేసిన సేవలు భవిష్యత్తు తరానికి ఆదర్శప్రాయమని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని రాజీవ్ భవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మాజీ సీఎల్పీ నేత జానారెడ్డిల జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ విభాగాల ప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నల్లమోతు సిద్ధార్థ తెలిపారు. శనివారం నియోజకవర్గ పరిధిలోని అన్నారం గ్రామంలో నిర్వహించిన జీర్ణోద్ధరణ శ్రీమోక్ష రామాలయం, గ్రామ నాభిశిల, ముత్యాలమ్మ తల్లి, ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవస్థాన ప్రతిష్ఠా మహోత్సవం కార్యక్రమాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ పాలనలోనే తెలంగాణలోని ఆలయాలకు మహర్దశ పట్టిందని అన్నారు. యాదాద్రి లక్ష్మీనరసింహా స్వామి ఆలయ పునర్నిర్మాణం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. రాష్ట్రంలోని 4,805 ఆలయాలకు ధూప, దీప, నైవేద్యాల పథకం వర్తింపజేసి అర్చకులను ఆదుకున్న ఘనత కేసీఆర్‌దేనని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మట్టపల్లి సైదులు యాదవ్, పిసికె ప్రసాద్, శ్రీనివాస్ రెడ్డి, కాతోజు వినోద్ కుమార్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, నర్ర ముఖేష్ చౌదరి పాల్గొన్నారు.

## ప్రతిరోజూ యోగా చేయాలి






**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్** : యోగా దినోత్సవం పురస్కరించుకొని పట్టణ పరిధిలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో శనివారం యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మారం వెంకటరమణ రెడ్డి, పీఓలు డాక్టర్ మచ్చేందర్, డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/నందికొండ/నాంపల్లి/తుర్కపల్లి** :యోగ సాధనతో వ్యక్తిలో ఏకాగ్రత పెరగడంతో పాటు మానసిక ప్రశాంతత చేకూరుతుందని బీసీ స్కూల్ ప్రిన్సిపాల్ రవికుమార్ అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం జ్యోతిబా పూలే గురుకుల విద్యార్థులు,ఉపాధ్యాయులు, సిబ్బందితో కలిసి యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు.

